# అనాహ్వానం

## పాలగిరి వేణు

హైదరాబాద్‌లో ఆంధోని పెళ్ళి.... తప్పకుండా వెళ్ళాల్సిందే!... వాడు నాకున్న ప్రాణస్నేహితుల్లో ముఖ్యుడు. పెళ్ళికి కనీసం మూడు రోజులు ముందైన వచ్చి తన ముచ్చట తీర్చమన్నాడు. ఆముచ్చటేమిటో నాకు బాగా తెలుసు. ముందుగా వచ్చి పనులకు సహాయపడమన్నాడు మొహమాటంగా.

ఆంధోనిది కేరళ ప్రాంతం. ఉద్యోగరీత్యా హైదరాబాద్‌కొచ్చి రెండు సంవత్సరాలయింది. మా ఆఫీసులో 'అసిస్టెంటు'గా చేరాడు 'రూం' లేక బాధపడుతూంటే, నా 'రూం'లో వచ్చి వుండమన్నాను. మితభాషి. సహృదయుడూను. తన పనేమిటో తనుచూసుకుంటూ యితరుల విషయాల్లో తలదూర్చేవాడు కాదు తను చాలా బీద కుటుంబం నుండి వచ్చానని ఎంతో కష్టపడి 'డిగ్రీ' సంపాదించానని, ఉద్యోగం లేక పిల్లలకు ట్యూషన్లు చెపుతూనే "షార్టుహ్యాండ్", "టైప్‌రైటింగ్" పాసయ్యానని చెప్తుండేవాడు. ఆంధోనీకి అదృష్టం మీద నమ్మకం లేదు. స్వశక్తి మీదనే దృఢమైన నమ్మకం. ఆదివారం మాత్రం చర్చికివెళ్ళేవాడు.

నాకు వివాహం కావడం, ప్రమోషన్ రావడం, ట్రాన్స్‌ఫరు చేయడం ఒకేసారి జరిగాయి. మా బ్రాంచి ఆఫీసు "ఫెర్టిలైజర్‌సిటీ"లో వుంది.

నెలకో. రెణ్ణెళ్ళకో ఆఫీసు పని మీద హైదరాబాద్ కెళ్ళినప్పుడు వాణ్ణి కలవడం తప్పకుండా జరిగేది. ఈమధ్య హైదరాబాద్ కెళ్ళి ఆర్నెల్లు దాటనట్లుంది.

అమ్మాయిది హైదరాబాదని ఏదో ప్రభుత్వ సంస్థలో 'స్టెనో'గా పని చేస్తోందని. పెద్దలు కూర్చిన వివాహమేనని, కట్నకానుకల ప్రసక్తి లేదని వివరాలు పూర్తిగా రాశాడు ఆంధోని... 'బ్రాంచి ఆఫీసు'లో వున్న స్టాఫుకు పేరుపేరున ఆహ్వాన పత్రికను పంపాడు.

ఆంధోని ముచ్చట తీర్చేందుకు అతికష్టం మీద మూడు రోజుల సెలవు సంపాదించాను ఒకవారం రోజులు ముందుగానే

హైదరాబాద్ వెళ్తున్నానంటే మా ఆవిడ పెద్ద 'లిస్టు' తయారుచేసింది. కొట్టివేతలకు సహకరించలేదు గాని చేర్పులకు మాత్రం ఎంతో సహాయపడింది.

హైదరాబాద్ ప్రయాణం ఈరోజు రాత్రికే.. నా 'సీటు' ప్రక్కపాటి భీమారావుకు అప్పగించాను. సీట్లో 'పెండింగ్' అంటూ లేకుండా చూస్తానన్నాడు.... "క్యాష్ స్ట్రాంగ్ రూం" తాళం చెవులు భీమారావుకు అప్పగిస్తూంటే మా 'బాస్' నుండి ఫోనొచ్చింది... ఢిల్లీ నుండి 'ఆడిటర్సు' వచ్చారని, నా 'స్టే' ఎంతో అవసరమని 'లీవు క్యాన్సిల్' చేసుకోమని మా బాస్ 'ఆర్డరు' వేశారు ఫోన్లో...., నేనేంచేయాలో తెలియడంలేదు. పెళ్ళి రోజుకైనా హైదరాబాద్ చేరేలా చూస్తానన్నారు ఆయన.... ఆడిటర్లు మా 'పూర్తి ప్రాణాలు' తీశాకగాని వాళ్ళు తమ 'రిపోర్టు'ను పూర్తి చేయలేకపోయారు. పని పూర్తవుతూనే ఆడిటర్లుకు మా కంపెనీలో వాళ్ళే కారు సమకూర్చారు. హైదరాబాద్ వెళ్ళేందుకు. వారితో బాటు నేను కూడ హైదరాబాద్‌కు ప్రయాణమయ్యాను. రాత్రి తొమ్మిది గంటలకు హైదరాబాద్ చేరాము. ఆడిటర్లను 'హోటల్ నాగార్జున'లో వదిలాక, ఆంధోని దగ్గర కెళ్దామనుకున్నాను కాని ఆవేళలో వాణ్ణి ఎందుకు 'డిస్టర్బ్' చేయాలనుకొని. బృందావన హోటల్ కెళ్ళి, 'రూం' తీసుకొన్నాను. రూంకే భోజనం తెప్పించుకుని భోంచేశాక అలా విశ్రమించాను ప్రయాణపు బడలికతో.

ఉదయం ఏడుకంతాలేచి, స్నానపానాదులు ముగించుకొని ఆంధోని దగ్గర కెళ్ళాను. వాడు నామీద చాల కోప్పడ్డాడు. పరిస్థితి అంతా వివరించాక స్థిమితపడ్డాడు. వాళ్ళ నాన్నను, అమ్మను బంధు బలగాన్ని పరిచయం చేశాడు. వాళ్ళతో కలియక, తిరగడమూ అదోలా వున్నా, మనస్సేందుకో తృప్తిగా వుంది.

**ఉదయం ఏడుకంతాలేచి. స్నానపానాదులు ముగించుకొని ఆంధోని దగ్గర కెళ్ళాను. వాడు నామీద చాల కోప్పడ్డాడు పరిస్థితి అంతా వివరించాక స్థిమితపడ్డాడు వాళ్ళ నాన్నను, అమ్మను బంధు బలగాన్ని పరిచయం చేశాడు. వాళ్ళతో కలయిక, తిరగడమూ తృప్తిగా వుంది.**

వాళ్ళతోబాటు మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనం చేశాను. కళ్ళు మూతలు పడుతున్నాయి.

రూం కెళ్ళి విశ్రాంతి తీసుకొని, పెళ్ళి సమయానికల్లా నేరుగా చర్చికి వస్తానని ఆంథోనీకి నచ్చచెప్పి రూం చేరుకుని పడుకున్నాను. బాగా నిద్రపట్టేసిందేమో. సాయంకాలం నాలుగ్గంటలకుగాని లేవలేకపోయాను. స్నానంచేసి 'డ్రెస్' చేసుకొని ఆటో పట్టుకొని సికిందరాబాద్‌లోవుండే 'సెయింట్ మేరీ' చర్చికి బయల్దేరాను. ఇంకో ఇరవై నిముషాల్లో చర్చి ముందు చేర్చాడు నింపాదిగా ఆటో డ్రైవరు.

జేబుల్లోంచి పర్సుతీసి, అందులోంచి ఓ యిరవై రూపాయల నోటిచ్చాను డ్రైవరుకు.

"ఛేంజ్ నై సాబ్ " అంటూనే ఎదురుగ్గా వున్న ద్రాక్షపళ్ళ కొట్లోకి వెళ్ళాడు. రెండు సెకన్లలో తిరిగొచ్చాడు చిల్లరలేదంటూ.



"చిల్లర మీరే తెచ్చివ్వండి సార్." అంటూ తను ఆటోలోనే కూచున్నాడు. ఆ ఇరవై అందుకుని ముందుకు నడిచాను. జేబులన్నీ తడిమి చూచాను. చిల్లరగాని, చిల్లరనోట్లుగాని లేవు. పర్సులో ఇంకో ఇరవై రూపాయల నోటున్నదంతే! అయినా ఎదురుగ్గావున్న 'కామత్' కెళ్ళి కాఫీ తాగి ఆటోకు చిల్లరిద్దామంటే పెళ్ళి ముహూర్తానికి టైమవుతూంది. ఆటో డ్రైవరు కూడా గొడవపెట్టేస్తాడు. ఓ ప్రముఖ సచిత్ర వార పత్రిక ఆఫీసుదాటి, ఓ సినిమా థియేటరు ప్రక్కనున్న బడ్డీకొట్లో ఇరవైకి చిల్లర అడిగాను. కొట్టతను నా వైపు చూడలేదు కదా జవాబు కూడా చెప్పలేదు. ఏవైనా మ్యాగజైన్స్ కొందామంటే అన్నీ తిరగేసినవే. సిగరెట్ ప్యాకెట్ కొందామంటే వాటిని కాల్చే అలవాటే లేదు. కొట్లో లాటరీటికెట్ల అడ్వర్టయిజ్‌మెంట్ పెద్ద దొకటి వేలాడదీశారు.

"లాటరీ టికెట్టు ఒకటివ్వండి" అంటూ ఇరవై నోటును అందించాను.

"చిల్లరలేదు సార్! ఇంకోటికూడ తీసుకోండి" అంటూనే రెండుటికెట్లు ఓ 'క్లిప్పు' నుండి విడదీసి, వాటితోబాటు చిల్లరనోట్లుకూడ యిచ్చాడు... నేను మౌనంగా అందుకున్నాను. ఆటో వచ్చింది డ్రైవరుకు డబ్బిచ్చాను.... వెయిటింగ్‌ఛార్జి క్రింద ఒక రూపాయి అదనంగా ముట్టచెప్పాల్సి వచ్చింది....'చర్చి'కి వెళ్ళాను. లోపల వధూవరులు కూచునివున్నారు. వారి ఎదురుగా 'ఫాదర్' నిలబడి ప్రమాణాలు చేయిస్తున్నాడు .. వాళ్ళిద్దరూ ఉంగరాలు మార్చుకున్నారు... రిజిష్టరులో సంతకాలు చేశారు.... వచ్చిన వాళ్ళందరూ వాళ్ళకు శుభాకాంక్షలు తెలుపుతూ 'ప్రార్థనలు' జరిపారు .. మా 'హెడ్డాఫీసు' స్టాపుతోకల్సి నేనుకూడ వెళ్ళి శుభాకాంక్షలు తెలిపాను ఆంథోని దంపతులకు. జొరాష్ట్రియన్ క్లబ్" లో ఏడుగంటలకు 'రిసెప్షర్' వుందని, అక్కడికు రావాలని నన్ను ఆదేశించాడు ఆంథోని వాళ్ళావిడకు నన్ను పరిచయంచేస్తూనే ఈ తతంగమంతా అయ్యేటప్పటికి ఆరుదాటింది ప్రత్యేకంగా అలంకరించిన కార్లో ఆ నవదంపతులు అక్కణ్ణించి బయల్దేరి 'క్లబ్' కు వెళ్ళారు....

సర్దార్ ఇంద్రజిత్ మా 'హెడ్డాఫీసు' లో పని చేస్తున్నాడు ... అతడు నాకు తోడుగా వుండిపోయాడు. ఇద్దరం 'కామత్' కెళ్ళి, కాఫీతాగి, అలానడుచుకుంటూ 'జొరాష్ట్రియన్ క్లబ్' కు బయల్దేరాం ఆఫీసు సంగతులు మాట్లాడుతూనే ఆరుముప్పావుకుగాని క్లబ్‌కు చేరలేకపోయాము....

'క్లబ్' చాల అందంగా అలంకరించబడి వుంది ... రంగురంగుల విద్యుద్దీపాలతో తోరణాలు వేలాడదీశారు. వాతావరణం కనులపండువుగా వుంది. లోపల హాలు అతిథులతో నిండిపోయివుంది.... నేను, సర్దార్జీ ఓ మూలకూచున్నాము. అందరికి 'వైన్' 'సర్వ్'. చేశారు పాశ్చాత్య సంగీతాన్ని వినసొంపుగా పలికిస్తోంది ఆర్కెస్ట్రా. ఆ సంగీతానికి తగ్గట్టు "ఆంథోనీ దంపతులు" డ్యాన్సుచేసి, వారికోసం ప్రత్యేకంగా వుంచబడిన 'వేదిక'పై కూచున్నారు దంపతులు 'వెడ్డింగ్ కేక్' ను 'కట్' చేశారు. అతిథులందరికి 'స్వీట్లు, కేక్' లు యిచ్చారు. పాశ్చాత్య సంగీతానికి మిగతా జంటలుకూడా డ్యాన్స్ చేశారు. నాకెందుకో 'స్వర్గం' లో వున్నట్టు అనిపించింది...

ఒక్కొక్కరే తెచ్చిన కానుకలు తీసుకెళ్ళి, ఆ దంపతులకు అందచేసి సెలవు పుచ్చుకుంటున్నారు. 'హెడ్డాఫీసు' వాళ్ళు వాల్ క్లాక్" ను ప్రజెంట్ చేశారు. ప్రతి ఒక్కరూ ఏదోఒకటి యిస్తూనేవున్నారు.... నాకెందుకో ముళ్ళకంపమీద కూచున్నట్లనిపించింది.... 'నువ్వేం తెచ్చావ్' అంటూ సర్దార్జీ లోగొంతుకలో ప్రశ్నించాడు.... జవాబుగా చిరునవ్వు నవ్వి వూరుకున్నాను. కాని మనస్సంతా అదోరకంగా వుండిపోయింది.... ఏ పెళ్ళికీ కట్న కానుకలు తీసుకెళ్ళే అలవాటు లేదునాకు.... నేనొక్కణ్ణే ప్రెజెంట్ యివ్వకుండా మిగిలిపోయానేమోనని బాధపడుతూ 'గిల్టీ కాన్షస్' ఫీలయ్యాను...దర్పిస్తే...వున్నదికూడా అంతమాత్రమే!... ఎంచేయాలో? ఏమో?? లాటరీ టికెట్ గుర్తుకొచ్చింది... పర్సులోంచి మెల్లగా లాటరీ టికెట్‌ను బైటకులాగి, జేబులోంచి కవరులాంటిది ఏదో కాగితంలాగి, అందులో ఆ టికెట్ని వుంచాను. బస్సుకు టైమవుతుందని, సర్దార్జీతోచెప్పి, ఆంథోని దగ్గరకెళ్ళి వాడిచేతిలో ఆ కవర్ని వుంచి, దంపతుల దగ్గర శెలవుతీసుకొన్నాను. ఆంథోని యింకోరోజు వుండమన్నాడు. వీల్లేదని అనునయంగా చెప్పి వచ్చేశాను

సర్దార్జీతో కల్సి ఆటో తీసుకొని, రూంకెళ్ళి 'బ్రీఫ్ కేస్' సర్దుకొని బస్టాండుకు చేరుకున్నాను. బస్సు అప్పుడే 'స్పాట్'లో కొచ్చింది. పెద్ద 'రష్' లేదు. టికెట్‌తోబాటు సీటుకూడా సంపా



**నమ్మను**

"నేను ప్రతి అడ్డగాడిద చెప్పిన మాటలూ నమ్మను తెలుసా?" అన్నాడు సీతాపతి.

"నేను నమ్ముతాను చెప్పు" అన్నాడు లక్ష్మీపతి.

—వి. మల్లికార్జునరావు (తెనాలి)





**సౌకర్యం**

"జపాన్ రైళ్ళలో సీట్లమీద టీ కప్పు పెడితే ఒక్కచుక్క కూడా తొణకదట! మరి మనదేశంలో నో........" అన్నాడు కైలాసరావు వైకుంఠరావుతో.

"మన దేశంలో అయితే టీ కప్పు పెట్టడానికే స్థలంవుండదుగా........." అన్నాడు వైకుంఠరావు.

—కె మధుసూదన్ (బొంబాయి)

ంచి 'గుడ్‌బై' చెప్పి వెళ్ళిపోయాడు సర్దార్జీ. బస్సులో ఉదయం నాలుగ్గంటలకు మా 'ఫెర్టిలైజర్ సిటీ'కి చేరుకున్నాము ఎలాంటి ప్రయాస లేకుండా. ఆ వుదయం పర్సులోంచి నా లాటరీ టికెట్నితీసి మా ఆవిడకిచ్చాను. పెళ్ళయిన మూడో రోజునే ఆంధోని దంపతులు 'హనీమూన్'కు వెళ్ళారని తెల్సింది.

రోజులు గడుస్తున్నాయి.

'హనీమూన్' పూర్తి చేసుకొని ఆంధోని 'డ్యూటీ'లో చేరినట్లు తెల్సింది. ఆ రోజున పేపరు చూస్తూంటే నేను టిక్కెట్టు కొన్న లాటరీ డ్రా కనపడింది. మా ఆవిడ తన దగ్గరున్న టికెట్టు నెంబరుకోసం వెతికింది.

"ఏమండీ! పదివేల రూపాయల ప్రైజు మీకు చివరి నెంబర్లో పోయిందండీ!" అంటూ మా ఆవిడ వాపోయింది. గోల పెట్టేసింది. అంటే ఆంధోనికి వచ్చిందన్నమాట పదివేల రూపాయల ప్రైజు. ఎంత అదృష్టవంతుడు. స్నేహితులకు చెప్పాను. అందరూ సంతోషించారు నేనుచేసినపనికి. నా దగ్గరున్న టికెట్టు నెంబరు జె 34786 అయితే ఆంధోనికి యిచ్చింది జె 34787 ఆఫీసుకెళ్ళి హైదరాబాదుకు ట్రంకాల్ చేసాను.


"ఆంధోనీ! నీకు పదివేల రూపాయలు ప్రైజు వచ్చింది, నీ పెళ్ళిలో ప్రజెంటుచేశాను ఆ లాటరీ టికెట్ని. డబ్బు కలెక్టు చేసుకొని మాకు పెద్దపార్టీ యివ్వాలి" అంటూ చెపుతున్నాను ఫోనులో.

"సారీ రాజూ!! లాటరీలమీద నమ్మకం లేకపోవడంతో ఆ రోజే ఆ టికెట్ని చించేశాను. నన్ను క్షమించు. అదృష్టాన్ని అందుకోలేకపోయాను. నన్ను క్షమించు రాజూ!" అంటూ ఆంధోని యింకా చెప్తూనే వున్నాడు. నేనే ఫోన్ 'కట్' చేశాను. అవును ఆంధోని అదృష్టం తిరగబడింది. అందుకు బాధపడ్డాము. లేకపోతే మరి నా అదృష్టం ఆంధోనికిచ్చిన టికెట్టు నా దగ్గరవుంటే ఆ పదివేలు నాకొచ్చేవి. ఇద్దరి అదృష్టాలు ఎదురు తిరిగాయి.

రెండు మూడు రోజులయ్యాక ఆంధోని నుండి వుత్తరం వచ్చింది. అందులో అదృష్టాన్నితిట్టిపోశాడు. లాటరీ టికెట్లు కొనడం గాని, ప్రోత్సహించడం కూడంలాంటి వ్యసనమని, అదృష్టాన్ని నమ్ముకొని ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, ప్రభుత్వమే యిలాంటి వాటిని నిర్వహించడం తప్పని యింకా ఏవేవో నా కర్థంగాని సంగతులు రాశాడు. నా కెందుకో నవ్వు వచ్చింది.

రెండు మూడు నెలలు గడిచాయి. ఓ సారి ఆఫీసు పనిమీద హైదరాబాద్ వెళ్ళి ఆంధోనీని కలిశాను. సాయంకాలం 'హోటల్ అశోకా' కెళ్ళాము. టిఫిన్లు, కాఫీ ముగించి ఏవో చెప్తూ జేబులోంచి పర్సుతీసి 'బిల్లు' యివ్వబోయాడు ఆంధోని. పర్సులోంచి ఇరవై, ముప్పై లాటరీ టికెట్లు కిందపడ్డాయి వంగి వాటిని అందుకున్నాడు. "అవును బ్రదర్! చేతికందిన అదృష్టాన్ని కాలదన్నాను ఆ 'అదృష్టం' ఏదో రోజు నన్ను తప్పకుండా వరిస్తుంది. అంతవరకు యీ తపన, ఆరాటం తప్పదు" అంటూ నా భుజంమీద చేయివేస్తూ ముందుకు నడిచాడు ఆంధోని. నేను ఆశ్చర్యపోయాను 'ఆంధోనీ'లో కల్గిన మార్పుకు ✱


ఎంత సేపైనా, ఏపనైనా, చేయనివ్వండి!
విసుగు చెందని మీ వంటింటి నేస్తం
కోణార్క్ మిక్సర్ / గ్రైండర్
అతిశయోక్తి కాదు
★ ఎల్లకాలము ఫ్రీ సర్వీసు
★ వివిధ పనులకు వేరు బ్లేడులు
★ దృఢమైన మోటారు
★ ISI నిబంధన ప్రకారం
★ 3 మోడల్సు



ఆరార్ అసోసియేట్సు
5-4-187/6, కర్బలామైదాన్
సికిందరాబాద్ - 500 003. ఫోన్ : 820411.
T & S 901